RNI APTEL / 2006 / 17980

POSTAL REGD. VSP / 142 / 2018 - 2020

CHRISTAVANAADU,
P.B.No. : 2, Old Dairyfarm(Po),
Adarsh Nagar,
Visakhapatnam - 530 040.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD.NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM.
● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu
ఎడిటర్ : వై.కనకరాజు
Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

సంపుటి Vol 13 | సంచిక No 15 | 2019 మార్చి March 16-31 | పేజీలు Pages 8 | వెల Rate ₹ 5




**భూ**మిపై ఇప్పటివరకు జన్మించిన వారిలో యేసుక్రీస్తుకు వున్న స్థానం మరెవ్వరికీ లేదన్నది జగమెరిగిన సత్యం, మానవ జీవితాలలో కాలానికి వున్న ప్రాముఖ్యత మరిదేనికి లేదు. గడిచిన కాలాన్ని వెనక్కి తేలేము. రాబోయే కాలంలో ఏం జరుగుతుందో చెప్పలేము. అలా భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడేనని, మానవులెవరూ చెప్పజాలరని ఆస్తికుల (దేవుడున్నాడని నమ్మేవారు) నమ్మిక. కాలాన్ని లోబర్చుకుని శాసించేవాడు దేవుడేనని పరిశుద్ధ గ్రంథం చదివిన వారెవరైనా సులువుగా గ్రహించగలరు. 2లో



ఈ క్షణం ఆనందాన్ని అనుభవించకపోతే తర్వాతి క్షణం ఆనందాన్నిస్తుందని ఎలా అనుకుంటావు?

- పరిపూర్ణానంద



దేవుని వాక్యానికి ఎవరు పై స్థానమిస్తారో.. సమస్యలు వారి కాళ్ల దగ్గర ఉంటాయి.

- రెవ.జ్యోతి రాజు
ఏలూరు



ఒక కోటీశ్వరుడు మరొక కోటీశ్వరున్ని తయారుచేయలేడు. అదే ఒక గ్రాడ్యుయేట్ వందమంది గ్రాడ్యుయేట్స్‌ను తయారుచేయగలడు.

- ఎన్.టి.ఆర్. 'సాంబ' చిత్రంలో

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలరు!

దేశాభివృద్ధి కోసం.. పార్టీలకతీతంగా నిబద్ధతగల నాయకులను ఎన్నుకొనేందుకు మన అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకుందాం! అలా ఎంచుకున్ననాడు దేశాభివృద్ధి దానంతటదే జరుగుతుంది. అందుక్కారణం - మనం ఎంచుకున్న నాయకులే! ఈ సంగతి ఓటు వేసేటప్పుడు మరొక్కసారి గుర్తుచేసుకుని ఓటు వేయాలి. "దేశ క్షేమం మన క్షేమం కాగలదు" - పరిశుద్ధ గ్రంథం.

అనేక రకాలుగా క్రైస్తవుల్లో.. క్రైస్తవేతరుల్లో గుర్తింపు పొందిన వారి బోధల్లోనున్న వాక్య వ్యతిరేకాలను వాక్యానుసారంగా ఖండిస్తూ, సత్యమేంటోనన్నది నిర్ద్వంద్వంగా నిరూపించే వివరణలతో మరో క్రొత్త శీర్షిక ఏప్రిల్‌నెలనుంచి...

దుర్బోధలపై
**క్రైస్తవనాడు**
**'సత్యాగ్రహం!'**
...క్రైస్తవులు మోసపోకుండేందుకు..!

ఈ శీర్షికలో..


- పాఠకులైన మీరు కూడా మీకు తెలిసిన దుర్బోధలను వాక్యానుసారంగా ఖండిస్తూ మాకు పంపితే.. ఆ యా బోధకుల ఫోటోలతోబాటు మీ ఫోటోలనూ ప్రచురించగలం.
- ఈ శీర్షిక ద్వారా వాక్యానుసారంగా ఖండించబడిన బోధకులు తమ బోధల ద్వారా ఇతర బోధకుల బోధల్లోగల అసత్యాలను ఖండించిన సందర్భాలెన్నో! ఆ యా వివరాలనూ మీకందించగలం. అందువల్ల మా నిష్పక్షపాత వైఖరి విశదం కాగలదు. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి అందుకు దేవునికి స్తోత్రము. 'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థిస్తూ, సహకరిస్తున్న మీ అందరికి వందనాలు - బ్రదర్ వైకెయార్ (హోలీ బైబ్లిసిస్ట్)



### బోధకులు 'హల్లెలూయ' అంటే ఏమౌతుంది! పి.జె.స్టీఫెన్ పాల్ విచిత్రమైన బోధ!

అనేకమంది ఎదురుచూస్తున్న ఈ బోధ గురించి వివరణ ఏప్రిల్ నెలలో పాఠకులు తప్పక చదవగలరు. సత్యాసత్యాలను ఎరుగగలరు. వాక్యానుసారంగా వివరించబడే ఆ యా విషయాలను వీలున్నంతమట్టుకు మరనేకులతో పంచుకోగలరనీ పాఠకులను కోరుతున్నాం.

## కుటుంబానికి ఆశీర్వాదం నీవే!



**రాజమహేంద్రవరంలో సేవ చేస్తున్న 'యంగ్ హోలీ టీం' అధినేత డా.జాన్‌వెస్లీ ఓ టివి ఛానల్లో మాట్లాడుతూ ఇలా అన్నారు...**

నీ కుటుంబం మారకపోవడానికి నీవే అడ్డుబండవేమో? ఆలోచించు! నీలో ఉన్న విధేయత నీ కుటుంబానికి ఆశీర్వాదాన్ని తీసుకొస్తుంది. అది బలులు అర్పించుటకంటె శ్రేష్ఠము.

*LAST CHANCE TO JOIN*

**MBBS / MD, IN PHILIPPINES FOR 2018**

***Pay only Rs.2,50,000/-*** *(Including College fee, Visa Process, Flight Tickets & Etc.).*

**We will take the Students to join in this month of November. NEET exam not required.**

***Golden Chance Hurry up. Only few seats Available.***


*Please contact for immediate Admission and more details :*
***M.Joshua & Danielson***
**+91 9866 060 731** (Whatsapp also same number)

***New Hope Educational Consultancy***
***Address : Deepthisree Nagar, Madinaguda, Hyderabad.***

## ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై దేశవ్యాప్త చర్చ!

● తెలుగు రాష్ట్రాల్లో కోట్లాదిరూపాయల బెట్టింగ్ ● సంక్షేమమే ముఖ్య అజెండాగా తెలుగు దేశం ● ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటున్న వైసిపి ● పాలనలో నూతన ఆంధ్రప్రదేశ్‌ను చూపిస్తామంటున్న జనసేన ● ప్రత్యేక హోదా ఇచ్చేదేగాక బీదల అకౌంట్లలో ప్రతినెలా 6వేలు వేసేది కాంగ్రెసే ● మోదీ పాలనే ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్తుందంటున్న బిజెపి

ఎవరేంటన్నదానికి ముగింపు ఏప్రిల్ 11. పాలకులెవరో తెలిపేది మే 23. అంతవరకూ వేచి చూడాల్సిందే! మంచి నాయకుల కోసం మనవంతుగా ఓటేద్దాం.. ప్రార్థిద్దాం.







దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగు గోడలు కాదు.. పౌరులు నైతికాభివృద్దే నిజమైన అభివృద్ధి - మహాత్మా గాంధీ.

## మనం ఇలాంటివారమని చెప్పుకోవాలి!

### అవునోకాదో ఆలోచించండి!!



రెవ.డి.ఎస్.ఎన్.రాజు
గాజువాక, విశాఖ.

నేను దేవునికి చెందిన వ్యక్తిని (1యోహాను 4:4)
ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి నన్ను క్రీస్తు విమోచించెను (గలతీ 3:14)
నా దేహము పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నది (1కొరింథీ.3:16)
క్రీస్తునందు నేను బలవంతుడను (ఎఫెసీ 6:10)
అన్ని నామములకన్న పైనామము ధరించుకొని యున్నాను (ఫిలిప్పీ 2:11)
ప్రభువైన యేసు రక్తము నాకు విజయము (1యోహాను 1:7)
క్రీస్తునందు నేను పవిత్రుడను ((1యోహాను 3:3)
క్రీస్తు పొందిన గాయములచేత స్వస్థత నా సొంతం (1పేతురు 2:24)
యేసుని గూర్చి, వాక్యమును గూర్చి సిగ్గుపడవాడను కాను (రోమా 1:16)
క్రీస్తుయేసునందు మహిమలో నా ప్రతి అవసరము తీర్చబడును (ఫిలిప్పీ 4:19)
క్రీస్తు వలన సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము దొరుకును (ఫిలిప్పీ 4:7)
క్రీస్తును ప్రేమించు నాకు మేలుకై సమస్తము సమకూడి జరుగుచున్నవి (రోమా 8:28)
దేవుడు నాకిచ్చినవి నా చేతినుండి అపవాది దొంగిలించలేడు (యోహాను 10:29)
నేను పట్టణములో, పొలములో దీవింపబడితివి (ద్వితీ.28:2)
నేను లోపలికి వచ్చునప్పుడు, బయటికి వెళ్లునప్పుడు దీవింపబడుదును (దితీ.28:6)
దేవుని సర్వాంగకవచము ధరించుకొనియున్నాను (ఎఫెసీ 6:11)
నా ప్రయత్నములలో, నేను చేయుకార్యములలో అభివృద్ధి నా సొంతం (ద్వితీ.28:8,12)
ఏ తెగులును నా గుడారమును సమీపించదు (కీర్తన 91:10)
నా విరోధులనందరిని మనసారా క్షమిస్తున్నాను (ఎఫెసీ 4:32)
నేను ఉప్పు సారము కలిగి అందరితో సమాధానముగా ఉందును (మార్కు 9:50)
ఏ విషయములోను నేను చింతించను (1పేతురు 5:7)
దేవుడు నాకు తోడైయున్నాడు, నేను భయపడను (యోషయా 41:10)
సమస్తము నెరవేర్చినవాడనై నిలుచుచున్నాను (ఎఫెసీ 6:13)

**నేను ఒప్పుకొన్నవన్నీ యేసుక్రీస్తు నామమున... ఆమెన్!**

2 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 2019 మార్చి 16-31




అందుకు నిదర్శనంగా దేవుని కుమారునిగా లోకంలో క్రైస్తవులచే కీర్తించబడుతున్న యేసుక్రీస్తు జీవించు సమయంలో ఆయనే పలికినట్లు పరిశుద్ధ గ్రంథం నందు వ్రాయబడిన మాట

**"కాలములను, సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు. వాటిని తెలుసుకొనుట మీపనికాదు ★**

దేవుని స్వాధీనంలో వున్న కాలాలు, సమయాలు మనిషి తెలుసుకొనుటకు ప్రయత్నించి భంగపడుట మనమనేక సార్లు చూస్తుంటాము. రేపేమి జరుగుతుందో మానవమాత్రులెవ్వరూ చెప్పజాలరు. అలా ఎవరైనా చెబితే వారి మాటలు నమ్మినవారు అమాయకులే! వారిని ఆ మాటలు ఆ పూటకు ఆనందింపచేయగలవేమోగాని తరువాత దినాల్లో వారి ఆనందం నీరుగారిపోవచ్చు.

కాలాన్ని లెక్కించుటకు శకపురుషునిగా యేసుక్రీస్తును నియమించిందెవరు? ఆలోచించాలి. ఆలోచిస్తే ఇది మన కన్నులకు ఆశ్చర్యం. పరలోకంలోనున్న దేవుడే తన కుమారుడైన యేసుక్రీస్తును నియమించి అందరిచే ఆమోదయోగ్యమైయేట్లు చేసారన్న మన నమ్మిక ఎంతో విశ్వసనీయమైందనుట అతిశయోక్తి కాదు. అందుకు మన తండ్రియైన దేవునికి స్తోత్రం. మానవులను తమ పాపాలనుండి విముక్తి చేసి మరణానాంతరం తన చెంతకు చేర్చుకొనుటకు వేసిన ప్రణాళికే ఇలలో ప్రభువైన యేసుక్రీస్తు జననం. తండ్రియైస దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును భూలోకానికి పంపి తన చిత్తం సంపూర్ణంగా నెరవేర్చుకున్నట్లు పరిశుద్ధ గ్రంథం చదివిన క్రైస్తవులందరికిని తెలుసు. దేవుని చిత్తాన్ని సంపూర్ణంగా భూమిపై యేసుక్రీస్తు నెరవేర్చుటచే ఆయనకు మానవులందరిపై అధికారం ఇవ్వబడిందని తలంచవచ్చు. అందువలన క్రైస్తవులందరూ పరిశుద్ధ గ్రంథ ప్రాశస్త్యాన్ని అది తెలియని అనేకులకు తెలియజెప్పాలి. అందుకు యేసుక్రీస్తుని గూర్చిన సువార్త ప్రకటించుట తప్పనిసరి. అది ప్రభువైన యేసుక్రీస్తును నమ్మిన వారికి ఇచ్చిన ఆజ్ఞగా పరిశుద్ధ గ్రంథం నందు చెప్పబడింది. యేసుక్రీస్తును నమ్మమని చెపుతున్న క్రైస్తవుల మాటలను కొన్ని చోట్ల అడ్డుకొంటున్నారంటే కారణం వారికి వాక్యావగాహన సక్రమంగా లేకపోవుటయే. పరిశుద్ధ గ్రంథంను ఓ క్రమంలో చదివి సక్రమంగా బోధిస్తే అడ్డుచెప్పే వారెవరు? ఆయన ఘనమైన మాటలు గల పరిశుద్ధ గ్రంథం గొప్పతనం చాటాలి. ఎదుటి వారిని కించపరిచి సువార్త చేయుట క్రైస్తవులకు తగదు. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించమన్న క్రీస్తును క్రైస్తవులే గౌరవించకపోతే క్రీస్తునెరుగని వారెట్లు గౌరవిస్తారు? ఆలోచించండి!

ప్రపంచంలో ఎవరు పుట్టినా, చనిపోయినా, ఏదైనా సాధించినా, మరేదైనా చేస్తామని ప్రకటించినా ఒక తేదీ వ్రాయాలి. దేశాల మధ్య ఒడంబడికలు జరగాలన్నా తేదీ వాడాలి. ఏమి చేయాలన్నా 'క్రీస్తు శకం' పాటించాలి. లేకపోతే అంతా గలిబిలే. ఇది కాదనలేని నిజం. యేసుక్రీస్తు పుట్టకముందు గడిచిన సంవత్సరాలను బి.సి. అని లెక్కిస్తున్నాం. ఆయన పుట్టిన తరువాత నుండి ఎ.డి. అని లెక్కిస్తున్నాం, వ్రాస్తున్నాం. ఆయన పుట్టి నేటికి 2009 సంవత్సరాలు అయినట్లు చరిత్ర సాక్ష్యం. మనం అనుదినం వ్రాస్తున్న క్రీ.శ. 2009 మన కళ్లెదుట సాక్ష్యమిస్తుండగా క్రీస్తును ఎవరు కాదనగలరు. నాటి నుండి నేటి వరకు ఆయన స్థాపించిన ప్రేమ సామ్రాజ్యం వర్థిల్లుతునే వుంది. దానికి అంతం లేదు.ఆయన ప్రేమ సామ్రాజ్యం పెరిగేదే కాని తరిగేది కాదు. ఆయన ప్రేమతో లోకాన్ని జయించారు. అదే ప్రేమను మనకును పంచారు. అనేకులకు పంచమనే బాధ్యతను క్రైస్తవులమైన మనపై పెట్టారు. అది సక్రమంగా నిర్వర్తిస్తే మన బ్రతుకు కాలం ధన్యమైనట్లే. ప్రియులారా ఆయన ఎల్లవేళలా మనకు తోడై మనలో వుండి నడిపిస్తారు. ఆయన ఈ లోకాన్ని ప్రత్యక్షంగా పరిశుద్ధ గ్రంథం ద్వారా, పరోక్షంగా సంవత్సరాల లెక్కల ద్వారా ప్రపంచాన్ని ప్రేమతో శాసిస్తున్నారు, పాలిస్తున్నారు. ఆయన రాజ్యం ఈ లోకమా? ఈ లోకాన్ని ఆయన కోరుకున్నారా? లేదు ప్రియులారా. ఆయన ఈ రాజ్యభోగాలను కోరలేదు. మానవుల పాప ప్రాయశ్చిత్తం తన రక్తం చిందించుటకు వచ్చిన దేవుని కుమారుడని ప్రతి వారు నమ్మేట్లు మనం ప్రకటించాలి. అందుకు అనుగుణమైన ఆచరణీయమైన జీవితం జీవించాలి. ఆ జీవితంలో అందరూ క్రీస్తును చూడగలగాలి. అప్పుడే మన జన్మకు ఒక అర్థం, పరమార్థం ఉంటుంది. ఆయన మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నవారమౌతాం. యేసుక్రీస్తు రాజ్యాలు స్థాపించుటకు, యుద్దాలు చేయుటకు మత బేధాలు పుట్టించుటకు రాలేదని మనం ఘంటాపథంగా చెప్పాలి. అందుకు సంబంధించి పరిశుద్ధ గ్రంథం యేసు పలికిన మాటగా వ్రాయబడిన లేఖనాన్ని చదవండి.

**"అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా ఒకని మీ మతములో కలపుకొనుటకు మీరు సముద్రమును భూమిని సంచరింతురు. అతడు కలిసినపుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు" ★**

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

# కొండ చిలువలు కొట్టుకుపోతే చేపపిల్లలు ఎదురీదుతాయి



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

ఉధృతంగా సాగుతున్న నదీ ప్రవాహంలో పెద్దపెద్ద కొండచిలువలు, తాటిమొద్దులు కూడా కొట్టుకుపోతుండగా, అంగుళం పొడుగు కూడా లేని బలంలేని చిన్న చేపపిల్లలు ఆ ప్రవాహాన్నే ఎదురీదే దృశ్యం ఎప్పుడైనా చూశారా? అది నిజంగా అద్భుతమైన సన్నివేశం. నిజ విశ్వాసి జీవితం కూడా అలాంటి ఎదురీత అనుభవమే! లోకం ఒకవైపునకు బలంగా లాక్కుపోతున్న పరిస్థితుల్లో అందుకు పూర్తిగా భిన్నమైన దిశలో అంటే ప్రవాహానికి అడ్డంగా విశ్వాసి ప్రయాణం సాగుతుంది. ఆ ఎదురీత అనుభవాల్లోనే చేపపిల్లల్లాగే విశ్వాసులు కూడా తమ మనుగడకు సంబంధించిన ఎన్నో అమూల్యమైన పాఠాలు నేర్చుకుంటారు.

విశ్వాసి లోకంలో బతకవలసిందే కాని లోక సూత్రాలతో రాజీ పడటం లేఖనరీత్యా నిషిద్ధం. ఎస్తేరు రాణి పెంపుడు తండ్రి మొర్దెకైది అదే జీవితం. రాజుగారికి ప్రధానమంత్రిగా ఉన్న హమానుకు రాజ్యంలో అంతా సలాములు చేస్తూ అతనికి గులాములుగా బతుకుతున్న పరిస్థితుల్లో, మొర్దెకై ఎంతో రోషంతో జీవించాడు. హమానుకే రాజ్య ప్రజలంతా సలాం చేయాలన్న రాజాజ్ఞలను నీవెందుకు ధిక్కరిస్తున్నావని తోటివారు ప్రశ్నిస్తే, నేను యూదుడను (అంటే దేవునికి మాత్రమే మొక్కే విశ్వాసిని) కాబట్టి ఆ పని చేయజాలనని ఖండితంగా చెప్పాడు.

అది విని రెచ్చిపోయిన హామాను ఒక్క మొర్దెకైని మాత్రమే కాదు, అతని స్వజనులైన యూదులందరినీ సంహరించడానికి కుట్రపన్ని, అందుకు ముహూర్తంకూడా నిర్ణయించాడు. అయితే రాజుగారికి ప్రధానమంత్రికితాను తలవంచడం కాదు, ఒకరోజున రాజుగారే తనకు స్వయంగా సలాంచేసి గౌరవించే రోజు వస్తుందన్న విశ్వాసంతో మొర్దెకై ధైర్యంతో ఆ గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొన్నాడు. ఆరోజు రానే వచ్చింది. ఆనాటికి పరిస్థితులు ఎంతగా తారుమారయ్యాయంటే, మొర్దెకైని ఉరితీసి చంపడానికి అన్ని ఏర్పాట్లూ చేసిన హామాను, రాజాజ్ఞ మేరకు విధిలేక రాజలాంఛనాలతో మొర్దెకైని నగరు వీధులలో దగ్గరుండి గౌరవంగా ఊరేగించాల్సివచ్చింది. పైగా హామాను ఏ ఉరికొయ్య మీదైతే మొర్దెకైని ఉరితీద్దామనుకున్నాడో, అదే ఉరికొయ్య మీద, రాజుగారు హామానునే ఉరితీయించాడు, మొర్దెకైని అతని స్థానంలో ప్రధానమంత్రిగా నియమించాడు.

ఇది దేవుడు జరిపించిన అద్భుతకార్యం. ఓడలు బండ్లు, బండ్లు ఓడలు కావడమంటే ఇదేనేమో! అపాయాలు, అపవాదుల మధ్య విశ్వాసి తుది వరకూ నిశ్చలంగా రోషంతో బతకాలన్నదే దేవుని అభిమతం. దేవుడు అత్యున్నత స్థితికి హెచ్చించే వరకూ ఎదురు చూడటంలో విశ్వాసికి ఆశీర్వాదం ఉంది. అందుకే 'దేవుడు తగిన సమయంలో మిమ్మల్ని హెచ్చించే వరకూ ఆయన బలిష్టమైన చేతికింద దీనమనస్కులై ఉండండి' (1 పేతురు 5:6) అని ప్రభువు సెలవిచ్చాడు. అందుకే సమయం ఆయనది, బలం ఆయనది. కాగా హైరానా పడకుండా దీనత్వంతో జీవించడమే విశ్వాసి చేయవలసిందల్లా! నిజ విశ్వాసి దేవుని సమయం కోసం రాత్రింబవళ్లూ ఎదురు చూస్తాడు. పరిస్థితులతో రాజీపడే ప్రతి విశ్వాసీ, దేవుని సంకల్పం నుంచి జారిపడి తప్పుదారిన పడినవాడే! తల తెగినా సరే దేవునికి తప్ప మరొకరికి తలవంచని ప్రతి విశ్వాసి దేవుని నామానికి మహిమ తెచ్చేవాడే!! దేవునితో శభాష్ అనిపించుకునే వాడే!!

ఆయన బ్రతుకుకాలంలోనే మత మార్పిడులను వ్యతిరేకించారు. ఆయనను ప్రకటించే శిష్యులు కూడా మతాలు మారమని చెప్పరు. ఆయన తన ప్రేమతో మానవుల మనస్సులను జయించారు, జయిస్తూనే వుంటారు. ఇంత ఖండితంగా ఆయన ఆ రోజులలో బోధిస్తే ఆయన మత స్థాపకుడెట్లగును. ఆయనే కాదు ప్రపంచ ప్రసిద్ధి చెంది మానవునిచే పూజింప బడుతున్న వారెవరూ మతాలు స్థాపించలేదు. స్థాపించుటకు వచ్చినట్లు వారు చెప్పలేదని నమ్మొచ్చు. యేసుక్రీస్తు రాజ్యం ఎక్కడిదో ఆయన మాటలలోనే చూద్దాం.....

**"యేసు- నా రాజ్యం ఈ లోక సంబంధమైనది కాదు, నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను" ★**

ఆయన మానవులపై కనబరిచిన ప్రేమే ఆయన్ను గూర్చి లోకానికి ప్రకటించుటకు మమ్మల్ని పురిగొల్పుతోంది. ప్రేమతో ప్రపంచాన్ని జయించినట్లు మనకున్న ప్రత్యక్ష ఉదాహరణే 'యేసుక్రీస్తు'. ఆయన ఎటువంటి యుద్ధం చేయలేదు. యుద్దాలు చేయకుండా ప్రపంచాధిక్యత అసాధ్యం అని ఎవరైనా అనుకుంటే వారికి ఇంకో ఉదాహరణే మహాత్మాగాంధీ జీవితం. గాంధీజీ కూడా ఎటువంటి రక్తపాతాలు సృష్టించే యుద్దాలు చేయకుండానే మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చినవారిలో ప్రథములయ్యారు. అందుకే ఆయనను మన దేశం 'జాతిపిత'గా గుర్తించి గౌరవిస్తుంది. చరిత్రను శోధిస్తే మంచితనంతో అనేకుల జీవితాలను ప్రభావితం చేయువారు ఎందరో కన్పడతారు. వారిలో యేసే అగ్రగణ్యు డనుట అతిశయోక్తి కాదు సుమా!

**<u>పాఠకులకో విన్నపం :</u> 'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్భోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

**<u>ANDHRA PRADESH :</u> CHRISTAVANAADU,**
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.


**<u>TELANGANA :</u> CHRISTAVANAADU** C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu
• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513

**<u>ఎందుకు?! :</u>**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సత్యవాక్య పోరాటంలో...
13వ సంవత్సరం.

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# వృద్ధాశ్రమాలెక్కడో లేవు!



పదేండ్ల క్రిందట వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు ఊర్లకు చివర్లో.. ఏ మూలనో కనబడేవి. ప్రజలు తమ ఇండ్లలో జరిగే వేడుకలను ఆ చోట్లకెళ్లి వారితో జరుపుకునేవారు. నేడు అందుకు భిన్నంగా కనబడుతోంది! ఎన్నో ఇళ్లు వృద్ధాశ్రమాల్లా కనబడుతున్నాయన్న చర్చలు జరుగుతు విస్మయానికి గురిచేస్తున్నాయి. పెద్ద చదువులతో ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు తలిదండ్రులను విడిచి విదేశాలకెళ్తున్నారు. వారు వారి పిల్లలు ఇక్కడికి ఎప్పుడొస్తారో.. ఇక్కడున్న వారి తలిదండ్రులు తెలియదు. కొందరు పిల్లలు తమ పిల్లలతో రెండేండ్లకో మూడేండ్లకో లేక ఇంకా ఎక్కువ సంవత్సరాలు గడిచిన తర్వాతో వస్తే వస్తారు లేకుంటే రారు. ఇక్కడేమో వారి తలిదండ్రులకు వయసుమీదపడి బ్రతుకు జీవుడా అని దినాలను లెక్కిస్తూ బతికేస్తుంటారు. వీరికి దూరాన ఉన్న పిల్లలు, మనుమలు, మనుమరాండ్రు ఎండమావులే! క్రైస్తవుల్లో చాలా కుటుంబాల్లో కనబడే నిజమిది. క్రైస్తవ కుటుంబాలు చూపే మాదిరి ఇలా ఉంటే ఎలా అంటున్న వారూ ఎక్కువగానే ఉన్నారు. ఇదేనా వారి చదువులు వారికి నేర్పింది? తలిదండ్రులు తమ పిల్లల చదువులు, తదుపరి చేసే ఉన్నతోద్యోగాలపైనే లక్ష్యంతో వారిని పెంచితే జరిగే పరిణామాలు ఇలానే ఉండగలవని హెచ్చరిస్తుంటారు దైవజనులు. కుటుంబం అంతా కలసి భోజనం బల్ల చుట్టూ కూర్చొని భోంచేయాలి అంటుంది దేవుని వాక్యం. తలిదండ్రులు దాన్ని గ్రహింపక, చిననాటి నుంచే బిడ్డలకు అది నేర్పక, నేర్పేందుకు తాము నేర్చుకోక, వాక్య భావాన్ని గ్రహింపక గొప్పలకోసం వెంపర్లాడే వారందరి పరిస్థితులు అలానే ఉండకమానవని హెచ్చరిస్తున్న దైవజనుల మాట చెవిన పెట్టాలి. లేకుంటే వృద్ధాశ్రమం ఎక్కడో లేదు.. మా ఇల్లే ఓ వృద్ధాశ్రమమైంది అనే పరిస్థితి అట్టివారందరికి దాపురిస్తుంది. తలిదండ్రులూ, మీ బిడ్డల పెంపక విషయంలో దేవుని వాక్యాన్ని నెరవేర్చండి అంటున్న దైవజనులమాట వినుట శ్రేయస్కరం! వింటే – **'నీ భోజనపు బల్ల చుట్టు నీ పిల్లలు ఒలీవ మొక్కలవలెనుందురు'** అన్న దేవుని మాట నెరవేర్పును చూడగలం. ఏమంటారు? ఈ వాక్యం అన్ని కుటుంబాల్లోను నెరవేరాలని ప్రార్థిద్దాం.. అందుకు తగ్గట్లు జీవించేందుకు ప్రయత్నిద్దాం.. ప్రయత్నిస్తే సహాయం చేస్తూ జీవించేట్లు చేయగల దేవున్నే మనం కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక**

**అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## నిత్యం విజయం సాధించాలంటే..?

దేవుడు చేసిన ఈ సృష్టిలో మనిషి అతి ప్రాముఖ్యమైనవాడు. పరిమాణంలో మనిషికన్నా గొప్పవి ఈ భూమ్మీదున్నా వాటిని మనిషే శాసిస్తున్నాడు. మనిషే ఓ అద్భుతం. తనకు అనుగుణంగా లోకాన్ని, లోకంలో ఉన్న ప్రతీ వస్తువును మార్చుకొనే మేదస్సు మనిషికే సొంతం. దేనికైనా ఎదురెళ్ళే ధైర్యం మనిషి నైజం. జరగదు అనే పనిని ఏనాటికైనా జరిగించి చూపించే నేర్పరి కూడా మనిషే. ఇలా అనేక రకాలుగా ఇంకా ఇంకా వర్ణించుకుంటూ వెళ్లేకంటే.. 'దేవునికి ప్రతిరూపమే మనిషి' అని చెప్పుటే సుళువు. ఎందుకంటే దేవుని వర్ణింపనెంత అశక్యమో మనిషిని గూర్చి వర్ణించడం కూడా అంత అశక్యమే! మనిషి జీవనంలో రోజుకో మార్పు, క్రొత్త క్రొత్త ప్రయోగాలు, అభివృద్ధికి పరుగులు అలా అలా నిత్యనూతనత్వంవైపు మనిషి పయనం సాగుతూనే ఉంటుంది. అందుకు నాందిగా ప్రతిక్షణం మనిషిలో అనేక ఆలోచనలు రూపుదిద్దుకుంటూనే ఉంటాయి. మనిషి ఎవరో మనిషికున్న శక్తేంటో ఎరిగిన దేవుడు పరిశుద్ధ గ్రంథం ద్వారా మనిషికి సరైన నిర్వచనం ఇచ్చారు. అందుకు సాక్ష్యంగా 'మనిషి దేవునికి ప్రతిరూపం' అని పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. దాన్ని కాదనగల ఆస్తికులెవరూ లేరు. మనిషి భూమి ఉపరితల, అంతర్భాగాల్లోనే గాక అంతరిక్షంలో ఉన్న వాటిపై మాత్రమే ప్రయోగాలు చెయ్యగలడు. మనిషి విజ్ఞానానికి పరిమితం ఉందని తెలుసు. మనిషి చేసే ప్రయోగాలకు ఆధారమైన ఈ సృష్టిని సృజించినవారు దేవుడు. గనుక మనిషి ఎంత ప్రసిద్ధి చెందినా అది దేవుని వలనేనన్నది మర్చిపోకూడదు. గాని అనేకమంది నేడు దేవునిని ప్రక్కన బెట్టి మనిషే గొప్పవాడని చెప్పుట ఎంతో బాధాకరం. అందుకే మనిషి చేసిన ప్రయోగాల్లో కొన్నే విజయం సాధిస్తున్నాయి. మరికొన్ని అపజయం పొందుతున్నాయి. ఎందుకంటే మనిషి గర్వంలో మునిగిపోతున్నాడు, ఇక అన్ని విషయాల్లో విజయాలు వరిస్తే మనిషిని పట్టలేం. అందుకే దేవుడు అప్పుడప్పుడు ఫలితాలను తారుమారు చేస్తుంటారు. అపజయం నుంచి పాఠాలు నేర్చుకొని మరింత నేర్పరి తనంతో జయం పొందాలన్నదే దేవుని కోరిక. అందుకే మనిషికీ అపజయాలు.

**ఆహా, దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు.** ★

ఎన్ని అపజయాలు వచ్చినా మనిషి ప్రయత్నం మాత్రం ఆపడు. ఎందుకంటే మనిషి దేవుని కుమారుడు కాబట్టి. దేవుని స్వాధీనంలో సృష్టి ఉన్నదని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. అలాగే మనిషి కూడా తన స్వాధీనంలో భూమినే కాదుగాని సమస్త సృష్టిని ఉంచుకోవాలన్న ఆకాంక్ష కలిగినవాడిగా ఉన్నాడు. అదే ఓనాటికి మనిషి విజయ కారణం కాగలదు. విజయానికి సుళువైన మార్గం...

**ముందుగా ఆయనకిచ్చి, ప్రతిఫలము పొందగలవాడెవడు?** ★

చూచారుగా దేవునికి మందుగా ఇచ్చి ప్రతిఫలము పొందాలంటోంది పరిశుద్ధ గ్రంథం. దాన్ని మనిషి మరిచిపోవుట ఆనవాయితీగా మారిపోయింది. అందుకే మనిషికి అపజయాలు ఎదురౌతున్నాయి. అందువల్ల మనం ఎప్పుడైనా ఏ పనైనా చేసినప్పుడు ముందుగా దేవునికి అప్పగించాలి. అప్పుడు ఆ పని సఫలమే గాని విఫలం కాదు. అలాగే ఆ పని సఫలం కాగానే దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఆ ఘనతను ఆయనకే ఆపాదించాలి. అలా మనం చేస్తే తద్వారా ఆయనే మనకు సరైన ఘనత మహిమను ఇస్తారన్నది పరిశుద్ధ గ్రంథంలో గల దేవుని మనస్సెరిగినవారి హితబోధ.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

# నాయకత్వపు విలువలు



బిషప్.ఎం.ఎ.పాల్

నిస్సహాయమైన, నిరీక్షణ లేని గందరగోళ పరిస్థితిల్లో ఉన్న ప్రపంచములో మనం జీవిస్తున్నాము. దినదినానికి నైతిక విలువలు దిగజారి పోతున్నాయి. జీవితము లోని ప్రతిరంగములోను నాయకత్వములోటు హెచ్చుగా ఉన్నది. ఏ సమాజమైతే లోకరీతిలో స్థాపింపబడి లోకానుసారముగా కట్టబడుతుందో ఆ సమాజము తప్పకుండా శిధిలమైపోతుంది. గొప్ప సామ్రాజ్యాలైన ఐగుప్తు బబులోను మరియు రోమా సామ్రాజ్యాలు ఎన్నో తరాలు నిలిచియుండునట్లు గొప్ప ఆశయాలతో నిర్మింపబడినప్పటికి విచారకరమైన విషయమేమంటే అవికూడా అదృశ్యమై పోయినవి. జ్ఞాపకముంచుకొనదగిన విశేషాలేమీ మిగల్చకుండానే పూర్తిగా నాశనమైపోయినవి. కాని, స్థిరమైన రాజ్యము, మరియు అత్యున్నతమైన సార్వభౌమాధికారములు కలిగియున్న నాయకుడైన ప్రభువైన యేసు క్రీస్తు మనకున్నాడు.

యేసు క్రీస్తు రాజుగాను, నాయకునిగాను జన్మించెను. నాయకత్వమును గూర్చిన అద్భుతమైన పాఠములను క్రీస్తు యేసు యొక్క జీవితము నుండి నేర్చుకొనగలము. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పి 2: 5-11లో క్రీస్తు తన్ను తాను తగ్గించుకొనే తత్వమును సేవకునిగా ఆయన పాత్ర యొక్క స్వభావమును, శైలిని ప్రత్యక్షపరిచాడు. ఇక్కడ క్రీస్తు ఏవిధముగా పరలోక మహిమను విడచి ప్రజలకు సేవ చేయుటకు ఒక సేవకుని బాధ్యతను తన మీద వేసుకొనిన విధానమును బట్టి తండ్రియైన దేవుడు భూమి మీదను, పరలోకములోను కూడా అత్యున్నత స్థానమునకు ఆయనను హెచ్చించెను. అదేమనగా ప్రతిమోకాలు ఆయన నామమున వంగునట్లును, ప్రతినాలుక యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును హెచ్చించెను. సేవకుని స్థానమునుండి హెచ్చించ బడుటకు మూలము తగ్గించుకొనే తత్వమని మనము గ్రహించగలము. ఇచ్చట సేవకుడు, నాయకుడు అను రెండు విధములైన స్వభావములను చూచుచున్నాము. సమర్థుడైన నాయకుడుగా ఉండవలెనంటే సేవకునిగా ఉండుట నేర్చుకోవాలి.

అధికారమును ఆశించుట ద్వారా అనేకసార్లు మనము ఇతరుల మనస్సును నొప్పించవచ్చు. అన్యులు కూడా అజ్ఞానము చేత ఇతరులపై తమ అధికారమును ఉపయోగించుదురు. లేఖనమందలి యేసు బోధలు నాయకుడు సేవకునిగా ఉండాలని తేటపరుచుచున్నవి. స్వయంగా యేసుక్రీస్తు కూడా ఈ లోకమునకు మనుష్యులకు సేవచేయుటకేగాని, సేవ చేయించు కొనుటకు రాలేదు. మార్కు 10:45 లో మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అందరికొరకు తన ప్రాణము అర్పించుటకు వచ్చెనని సెలవిచ్చాడు.

ధర్మశాస్త్రప్రవీణుడు, సెన్‌హెడ్రీన్ సభలో అధికారముగల ప్రసిద్ధిచెందిన నాయకుడునైన పౌలు తిరిగి లేచిన క్రీస్తు చేత సంధింపబడిన తరువాత అతని జీవితము పూర్తిగా రూపాంతరము చెందినది. మూడు సంవత్సరములు అరేబియా దేశములో ఉండి విజయవంతమైన జీవితమునకు రహస్యాన్ని మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నమ్మకమైన శిష్యుడుగా ఉండుటకు నేర్చుకొనెను. తాను యేసుక్రీస్తు యొక్క "డ్యూలాస్" అని వ్యాఖ్యానించెను. ఒక బానిసకు ప్రత్యేకమైన హక్కులు కాని, ఆధిక్యతలు కాని ఉండవు. అతడు తన యజమాని ఆజ్ఞలకు విధేయత చూపవలసినదే. ఇతరులను ప్రభావితము చేయగల ప్రతిభావంతమైన నాయకత్వము లోబడుట అనే మాదిరి ద్వారానే చూపించగలము. (పిలిఫ్పి 3:17) సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి, మేము మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొను వారిని గురిపెట్టి చూడుడి. అందుచేత పౌలు తీతుకు మాదిరి కరమైన మంచిపనులు చేయవలెనని హెచ్చరించెను.

తీతు 2:7 "పరపక్షమందుడువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గు పడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యములు విషయమై మదిరిగా కనబరుచుకొనుము. నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనది గాను నిరాక్షేపమైన హిత వాక్యముతో కూడినదిగాను ఉండవలెను'. పౌలు ఇట్టి సలహానిచ్చి పెద్దలను ఏర్పాటు చేయుటకు తీతును క్రేతులో విడిచి పెట్టెను.

తీతుకు 1:5 "నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించుట నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని". ఎందుకనగా క్రేతునందలి సంఘములో ఎటువంటి లోపములు కలిగియున్నదో ఈ క్రింది వచనములు ద్వారా మనము గ్రహించగలము. (తీతు 1:10-12). దేవుని ఎరుగుదమని వారు చెప్పుచుందురు గాని, అసహ్యులను, అవిధేయులను ప్రతి సత్కారము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. (తీతు 1:16). ఇట్టి జనుల మధ్య తీతు నాయకత్వము వారిని ప్రభావితము చేసి అచ్చటి సేనను స్థిరపరచెను.

**<u>నాయకునికుండవలసిన అర్హతలు:</u>**

ఒకడు శిష్యుడు కాకుండా నాయకుడు కాలేడు. ఒక నాయకుడు యధార్థవంతుడై యుండాలి. దర్శనము కలవాడై యుండాలి. (సామెతలు 29:18)

సామెతలు 28: 18"యదార్థముగా ప్రవర్తించువాడు రక్షింపబడును. మూర్ఖప్రవర్తన గలవాడు హటాత్తుగా పడిపోవును". నాయకుడు దేవుని యొక్క ఉద్దేశ్యమును, ప్రణాళికను ఎరిగినవాడై విధేయతకలవాడై యుండాలి. ఇతడు పాపముతోను, లోకముతోను, ఎన్నడూ రాజీపడనివాడై యుండాలి. భవిష్యత్తును గూర్చి సరియైన గ్రహింపు కలిగి, ప్రణాళికబద్దంగా జీవించె వాడై యుండాలి. ఎటువంటి భాద్యతనైన స్వీకరించువాడై యుండాలి. పరిపక్వమైన స్థితికలవాడై యుండాలి.

మరి ముఖ్యముగా నాయకుడు కాపరి హృదయమును కలిగిన వాడై వాక్యమును భోధించగల సమర్థుడై యుండవలెను. అతడు తన కుటుంబ వ్యవహారములను, సేవాభారాన్ని సమర్ధవంతముగా నిర్వహిస్తూ తన మాదిరికరమైన జీవితము ద్వారా ఇతరులను నడిపించలగాలి. ఇతరులను నడిపించవలెనంటే నాయకుడు ప్రతిభావంతుడుగాను, అధికారముతో కూడిన జయ జీవతము కలిగి ఏ విషయమునందును రాజీపడనివాడుగా ఉండవలెను. (తీతు 1:5-9).

ఇటువంటి దైవిక నాయకత్వపు ఆవశ్యకత ఈనాడు ఎంతో ఉంది. తన ప్రజలను సరియైన మార్గములో నడిపించుటకై సమర్థులైన నాయకుల కొరకు దేవుడు వెదుకుచున్నాడు.

యిర్మీయా 23:3,4"మరియు నేను వాటిని తోలివేసిన దేశములన్నిటిలో నుండి నా గొర్రెల శేషమును సమకూర్చి తమ దొడ్లకు వాటిని రప్పించెదను. అవి అభివృద్ధిపొంది విస్తరించును. ఇక మీదట అవి భయపడకుండను బెదిరిపోకుండను వాటిలో ఒకటైనను తప్పిపోకుండను వీరు నా గొర్రెలను మేపెదరు ఇదే యెహోవా వాక్కు".

ఈలాంటి దైవిక లక్షణములు గల నాయకులను దేవుడు లేపును గాక. ఆమెన్.

## అపొస్తలురగు యేసు శిష్యులు - వారి పేర్ల అర్థములు



బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ళ., చర్చ్ ఆఫ్ క్రైస్ట్, చీపురుపల్లి, విజయనగరం జిల్లా.

1. సీమోను పేతురు
   సీమోను = ఆలకించుట (మత్తయి 4:18); పేతురు = కేఫా = రాయి (మత్తయి 16:18)
2. జెబెదయి కుమారుడగు యాకోబు
   యాకోబు = అతిక్రమించువాడు (ఆది.కాం. 25:26)
3. యాకోబు సహోదరుడగు యోహాను
   యోహాను = యెహోవా కృపాదానము (అపో.కా. 1:13)
4. అంద్రెయ = పౌరుషము గలవాడు (మత్తయి 10:2)
5. ఫిలిప్పు = అశ్వప్రియుడు (యోహాను 1:43-48)
6. బర్తొలొమయి / నతనయేలు = దేవదానము (అపో.కా. 1:13)
7. మత్తయి = యెహోవా దానము (మత్తయి 10:3)
8. తోమా = కవలవాడు (మత్తయి 10:3)
9. అల్ఫయి కుమారుడగు యాకోబు = అతిక్రమించువాడు (ఆది.కాం. 25:26)
10. తద్దయి = ప్రియుడైన బిడ్డ (యాకోబు కుమారుడైన యూదా అపో.కా. 1:13)
11. కనానీయుడైన సీమోను = ఆలకించుట (మత్తయి 4:18)
    జెలోతే (మతాభిమాని) అనబడిన సీమోను (అపో.కా. 1:13)
12. యేసును అప్పగించిన ఇస్కరియోతు యూదా = స్తుతి (ఆది.కాం. 29:35)

**<u>పాఠకులకో మనవి!</u>**

**'క్రైస్తవనాడు' పేపరు మరియు "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా జరిగే సేవలు మరింత విస్తరించి అనేకుల అక్కరలు తీర్చేందుకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం- 'క్రైస్తవనాడు' కుటుంబాలు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.**

## పరీక్ష



డా.పి.బి.మనోహర్
తెనాలి

యెహోవా, నన్ను పరిశీలించుము, నన్ను పరీక్షించుము. నా అంతరింద్రియములను నా హృదయమును పరిశోధించుము - కీర్తనలు 26:2 రూథర్‌ఫర్డ్ ఇంజ నీరు. చెన్నైలోని లోటస్ నిర్మాణ సంస్థలో పని చేస్తున్నాడు. అతడు జెస్సీ అనే అమ్మాయిని ప్రేమించాడు. వారిద్దరూ వివాహము చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. వారి తల్లిదండ్రులు కూడ అంగీకరించారు. థాయ్‌లాండ్ రాజధాని అయిన బ్యాంకాక్ లోటస్ సంస్థకు ఒకపెద్ద అపార్ట్‌మెంట్ కట్టుటకు ఆర్డర్ అభించినది. లోటస్ సంస్థ వారు తమ ఉద్యోగులలో కొందరిని బ్యాంకాక్ పంపుటకు ఎన్నికచేసారు.

వారిలో రూథర్‌ఫర్డ్ కూడ ఉన్నారు. బ్యాంకాక్ వెలితే జీతం పెరుగుతుంది. రెండు సంవత్సరములు కష్టపడితే ఆ వచ్చిన డబ్బుతో ఇక్కడ ఇల్లు కొనుక్కొని జెస్సీతో సంతోషంగా ఉండవచ్చునని రూథర్‌ఫర్డ్ వెళ్లుటకు నిశ్చయించుకున్నాడు. కాని, జెస్సీ భయపడింది. బ్యాంకాక్‌లో స్త్రీలు విచ్చలవిడిగా జీవిస్తారు. రూథర్‌ఫర్డ్ నమ్మకంగా ఉంటాడా? అని భయపడింది. రూథర్‌ఫర్డ్ బ్యాంకాక్ వెళ్లాడు. సాయంత్రం 5 గంటలకు అతని ఆఫీసు అయిపోతుంది. రోజూ జెస్సీకీ ఫోన్ చేసేవాడు. ఒకరోజు జెస్సీ అతనితో "బ్యాంకాక్ యువతులు విచ్చలవిడిగా జీవిస్తారని విన్నాను. 5 గంటలు దాటిన తరువాత నీవు ఏమి చేస్తావు? ఖాళీగా ఉంటే నీవు తప్పు చేయుటకు అవకాశము ఉన్నది. అందుచేత ఒక కీబోర్డ్ కొనుక్కో రోజూ నిద్ర వచ్చేవరకు దానిని ప్రాక్టీసు చేయ్. అప్పుడు నీ దృష్టి చెడు మార్గము పట్టదు" అని అన్నది.

మరునాడు రూథర్‌ఫర్డ్ ఆమెకు ఫోన్ చేసాడు. "జెస్సీ! నీవు చెప్పినట్లే కీబోర్డ్ కొన్నాను. రోజూ సాయంత్రం దీనిని ప్రాక్టీసు చేస్తాను. నిన్నే జ్ఞాపకం చేసుకుంటూ ఉంటాను" అన్నాడు. తరువాత వారు ఫోన్‌లో మాట్లాడుకునేటప్పుడు జెస్సీ 'ప్రాక్టీసు ఎలా సాగుతున్నది?" అని అడిగేది. "నిద్రవచ్చేవరకు ప్రాక్టీసు చేస్తున్నాను" అనేవాడు రూథర్‌ఫర్డ్.

రెండు సంవత్సరములు గడిచిన తరువాత రూథర్‌ఫర్డ్ చెన్నైకి తిరిగి వచ్చాడు. వెంటనే జెస్సీని కలుసుకొనుటకు వెళ్లాడు. జెస్సీ అతనితో "నీవు కీబోర్డ్ మీద ఒక పాట వాయించిన తరువాతే నీతో మాట్లాడుతాను" అన్నది.

ప్రభువు తిరిగి వచ్చునప్పుడు ఆయన మనలను పరీక్షిస్తారు. మనం చేసిన పనులు ఎటువంటివో ఆయన నిర్ణయిస్తారు. మన పనిని బట్టి మన జీతము నిర్ణయించబడును.

2019 మార్చి 16-31 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 5

# దివ్యజ్ఞానము



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

**నీ వాక్యము వెల్లడి అగుటతోడనే వెలుగు కలుగును ఆ వాక్యము తెలివిలేని వారికి తెలివి కలిగించును**


– కీర్తన 19:130

వీటిని పొందు కొనుటకు మన శక్తి సామర్థ్యాలు నిర్ధుష్టమైన ప్రమాణాలు కావు. వాటికి నైతికప రమైన ఎంపిక ద్వారా పరిశుద్ధతలోనికి ప్రవేశించాలి. దీనికి విశ్వాసపు ఒప్పుకోలు, పాప పశ్చాత్తాపము ద్వారా, సిలువలో యేసుక్రీస్తు కార్చిన రక్తము ద్వారా క్షమాపణ, పరిశుద్ధత కలుగుతుంది. ఇటువంటి దివ్య జ్ఞానము కలిగితేనే కాని మనము సత్యములోనికి రాలేము. కారణం **ఆదియందు వాక్యముండెను. ఆ వాక్యము దేవునియొద్ద ఉండెను. ఆ వాక్యము దేవుడైయుండెను**

– యోహాను 1:1.

ఆ వాక్యము ద్వారా జీవించు ప్రాణియైన ఆదాము సంతానమైన మన లోకస్తులందరి వద్దకు జీవింపజేయు ఆ దావీదు వంశమునందు ఆత్మగా నిత్యజీవము ననుగ్రహించుటకు మన యొద్దకు వచ్చి పాపిని విమోచించి నిత్యరాజ్యమునకు వారసులను జేసి దేవునితో ఏకము జేసెను. మరల క్రీస్తు మధ్య ఆకాశమునకు రెండవమారు వచ్చుట ద్వారా మనమందరము అక్షయతను పొందుకొంటాము. దీనిని పొందుకొనుటకు ఎంతటి యోగసాధకులైన సరే, ఎంతటి నిష్టాగరిష్టులైనను సరే. ఎంతటి పారమార్థిక చింతనలతోనున్న వారైనను సరే పొందుకొనలేరు. వారందరి పారమార్థిక జ్ఞానము బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. అక్షయతను పొందుకోలేరు. ఎందుచేతనగా నిజమైన వెలుగు ఉండెను అది లోకములోనికి వచ్చుచూ ప్రతీ మనుష్యుని వెలిగించుచున్నది. అదే నీతి సూర్యుని వెలుగు. ఆయనే సత్య స్వరూపుడైన ప్రభువైన యేసుక్రీస్తు. అందుకే బైబిల్‌లో ఇలా అన్నారు.

**నేనే వెలుగును సత్యమును జీవమునైయున్నాను. మీరు క్రీస్తుతో కూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి అక్కడ క్రీస్తు దేవునికుడిపార్శ్వమున కూర్చుండి యున్నాడు. పైనున్న వాటిమీద భూసంబంధమైన వాటి మీద మనస్సు పెట్టకుడి. ఏలయనగా మీరు మృతిబొందితిరి. మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందుదాచబడియున్నది –** కొలస్సీ. 3:1–3.




**మార్చి 01**

➤ క్రీ.శ. 1969 లో భారతీయ రైల్వేలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టాయి. మొదటి రైలు డిల్లీ, కోల్‌కతాల మధ్య మొదలైంది.

**మార్చి 03**

క్రీ.శ. 1839లో తొలితరం భారతీయ వ్యాపారవేత్త జెంపెడ్‌జీ సుసర్‌వాన్‌జీ టాటా జన్మించారు.

క్రీ.శ. 1847లో టెలిఫోన్‌ను కనుగొన్న అలెగ్జాండర్ గ్రహంబెల్ జన్మించాడు.

క్రీ.శ. 1923లో టైమ్ వారపత్రిక తొలి సంచిక న్యూయార్క్ నుండి వెలువడింది.

**మార్చి 04**

క్రీ.శ. 1961లో భారత మొదటి విమాన వాహక నౌక ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ పని మొదలుపెట్టింది

**మార్చి 05**

క్రీ.శ. 1953లో రష్యా నేత జోసెఫ్ స్టాలిన్ మరణినించాడు.

క్రీ.శ. 1931లో గాంధీ ఇర్విన్ ఒప్పందం కుదిరింది.

**మార్చి 09**

క్రీ.శ. 1934లో మహాత్మగాంధీ మొదటిసారిగా హైదరాబాదులో పర్యటించాడు. హైదరాబాద్‌లో జరిగిన వుమెన్స్ మీటింగ్, సికింద్రాబాద్‌లో పబ్లిక్ మీటింగ్‌లో గాంధీ ప్రసంగించారు.

**మార్చి 10**

క్రీ.శ. 1867లో టెలిఫోన్‌ను కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రహంబెల్ దానిని మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలోని వాట్సన్‌తో మాట్లాడాడు.

**మార్చి 11**

క్రీ.శ. 1955లో ఫెన్సిలిన్‌ను కనిపెట్టిన శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ మరణించాడు

**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT 'CHRISTAVANAADU' FORTNIGHTLY TELUGU NEWS PAPER**

**FORM - IV (See Rule 8)**

| | |
|---|---|
| Place of Publication | : Visakhapatnam |
| Periodicity of its Publication | : Fortnightly |
| Printer's Name | : Y. Kanaka Raju |
| Nationality | : Indian |
| Address | : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, |
| Publisher's Name | : Y. Kanaka Raju |
| Nationality | : Indian |
| Address | : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, |
| Editors' Name | : Y. Kanaka Raju |
| Nationality | : Indian |
| Address | : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, |

I, **Y. Kanaka Raju**, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
**( Y.Kanaka Raju )**
Signature of the Publisher

# నేటకీ బోధకులు ఇస్తున్న వాగ్దానములు వాక్యానుసారమా?



బ్రదర్ యం.రాము
క్రీస్తు సంఘము - క్రైస్ట్ గాస్పల్ టీం
తుని

ప్రస్తుతం ప్రతీ ఒక్కరు ఎదుటి వారిని చూసి కొన్ని కొన్ని ఆచారములను అవలంబిస్తున్నారే తప్ప వారు చేసేది ఎంతవరకూ వాస్తవమో ఆలోచించక పోవటం విచారకరం. అలాగే క్రైస్తవులు కూడా దేవుని నమ్మినివారు చేసే కార్యక్రమాలను అనుస రించే ఆరాధిస్తున్నారు. దానిలో భాగమే ఈ వాగ్ధా నముల ఆచారము.అసలు వాగ్ధానము అంటే ఏమిటో తెలియాలి. వాగ్ధానము అనగా ఒడంబడిక, ప్రమాణం,మాట ఇవ్వటం, ఒప్పుకోలు ఇలా చాలా రకాల అర్ధాలు ఉన్నాయి. దేవుడు అనాది కాలం నుండి మానవులకు అనేక విధాలుగా వాగ్ధానములు చేస్తూ వచ్చాడు. మొదటిగా ఆదాము, అవ్వలను ఏదేను తోటను,భూమిని ఏలమన్నాడు వారి అవిధేయత వలన వాగ్ధానం చేసిన దేవుడు వారిని ఆ తోటనుండి తరిమేసాడు. ఇశ్రాయేలీయులు కాలంలో కొన్ని కట్టడలు పెట్టి ఒడంబడికలు చేసుకుని మిమ్మల్ని కనాను దేశం తీసుకెళ్తానన్నాడు అప్పుడు కూడా వారి మూర్ఖత్వంను బట్టి మృత్యువాత పడ్డారు. ఇలా ఆలోచిస్తే మనమందరం వాగ్ధానాల మీద ఆధారపడే వ్యక్తులు –అబ్రహం, ఇస్సాకు, యాకోబు, ఇంకా పితరులను దీవించిన దేవా నన్ను కూడా ఆశీర్వదించుము అంటామే తప్ప వారికి ఇచ్చిన శాపాలను ఇమ్మని అడుగుతారా ? దేవుని కొరకు బ్రతికి చనిపోయిన భక్తులుకు వాగ్ధానాలతో పాటు వాతలు కూడా పెట్టాడు.తప్పు చేసిన వారిని,మాట వినని వారిని సైతం వదలేదు గదా?

అయినా వాగ్ధానములు అనేవి సంవత్సరమునకు ఒకసారి మొదటి నెలలో తీసుకోమ్మని గాని,ఇవ్వమని గాని దేవుడు ఎక్కడైనా చెప్పాడా?అంటే దేవునితో సహవాసం అనేది ఏడాదికి ఒక్కసారి అన్నమాట.దేవుని మాటలు,దేవుని యొక్క కాపుదల ఏడాదికి ఒక్కసారి ఉండాలా? జీవితకాలం ఉండాలా? అలాగైతే మనము వాగ్ధనములను ప్రతీరోజూ తీసుకోవాలి, ప్రతీరోజూ ఇవ్వాలి కదండీ. ఇకపోతే ఈనాడు మన చుట్టూ జరుగుతున్న, ఇస్తున్న వాగ్ధానములు ఎంత వరకు నెరవేరుతున్నాయి. ఈనాడు ఇచ్చే వాగ్ధానాలలో అన్నీ ఆశీర్వదములే తప్ప దేవుని గద్దింపు మాటలుగాని, భయపెట్టె వాక్యాలుగాని ఉండవు. ఆదికాండం నుండి ప్రకటన గ్రంధం వరకు దేవుడు కేవలం ఆశీర్వదవచనములనే వ్రాయించాడా? ఆలోచించండి. ఎప్పుడైనా, ఎవరికైనా 'నరకమున వారి(పాపం చేసిన)పురుగు చావదు, అగ్ని ఆరదు 'ఇలాంటి వాక్యాలు వస్తాయా? ఇస్తారా? (అందరికి ఒక్కటే వాగ్ధానము– నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించు.)

ప్రియ సోదరులారా,మిమ్మల్ని విమర్శించాలనో, బాధపెట్టాలనో కోదండీ వాక్యం దగ్గర మనమందరం మోకరించాలి,ఒకర్ని ఒకరు గౌరవించుకుంటూ దేవుని ప్రేమను మన క్రైస్తవులతో పాటు,దేవుని నమ్మని వారిని కూడా పరలోకంకు తీసుకుని వెళదాం. ఈ పత్రిక చదివిన తర్వాత నన్ను అపార్ధం చేసుకుంటారో దేవుని వాక్యంను గౌవరవించి అర్ధంచేసుకుంటారో నిర్ణయం మీదే. (రోమా 2:11,24, 1పేతురు4:1,16, ప్రకటన 22:18, 1కొరింధీ11:1,గలత5:14 ఇంకా మరెన్నో...)

Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్

రి.నెం.: 297/2016




మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# ప్రకటన గ్రంథము 22



**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **– ఎడిటర్.**

11వ అధ్యాయము

11:1-2 వచనములలో క్రీస్తు విరోధి యెరూషలేము పట్టణమును మరియు అందు దేవుని మందిరమును తాను స్వాదీనము చేసుకొనునని మనము గ్రహించాలి (దానియేలు 8:9-14, 8:23-26, 11:40-45, 12:7, 12:11 మత్తయి 24:15, 2థెస్స 2:1-12, ప్రకటన 13:1-18).

11:1 లో చేతికఱ్ఱ వంటి కొలకఱ్ఱ ఒకడు యోహానునకు ఇచ్చెను. అనగా ఇది కొలుచుట కొరకున్న కఱ్ఱ (21:15-16) ఇది ప్రజలను ఏలుటను సూచించు ఇనుప దండమును పోలినది (2:27, 12:5, 19:13)

11:1లో దేవుని ఆలయమును బలిపీఠమును కొలత వేసి, ఆలయములో పూజించువారిని లెక్కపెట్టుము అని వ్రాయబడినది. దేవుడు ఆలయము, బలిపీఠము మరియు ఆలయములో పూజించు వారిపై తీర్పు తీర్చనైయున్నాడు. అనగా ఇచ్చట వ్రాయబడిన కొలకఱ్ఱ ఆలయము కట్టుటకు ఉపయోగించునది కాదు తీర్పు విధించుట కొరకై యున్నది (2సమూయేలు 7:14, కీర్తన 2:9, 89:32, యెషయా 11:4, విలాప 2:8, యెహెజ్కేలు 20:37, 1కొరింథి 4:27)

11:1 నందు దేవుని ఆలయము గురించి చదువుచున్నాము. ఇందుకు బైబిలు చరిత్ర మరియు ప్రవచనములలో అయిదు దేవునిమందిరములు ఉన్నవని తెలిసి యుండుట అవసరము.

1. రాజైన సొలోమోను కట్టిన మందిరము (1రాజులు 5:8)
2. జెరుబ్బాబేలు కట్టించిన మందిరము (హగ్గయి 1:2, ఎజ్రా 3:4-3, 6:22)
3. హేరోదు కట్టించిన మందిరము (యోహాను 2:19-20, మత్తయి 24)
4. భవిష్యత్తులో అనగా క్రీస్తు విరోధి కాలములలో ఉండునట్టి మందిరము (దానియేలు 9:27, 11:45, 12:7, మత్తయి 24:15, 2థెస్స 2:3-4, ప్రకటన 11:1-2)
5. క్రీస్తు 1000 సంవత్సరముల కాలములో ఉండునట్టి మందిరము (యెహెజ్కేలు 40:48, జెకర్యా 6:12-13)

11:2 నందు "ఆలయమునకు వెలుపటి ఆవరణమునకు కొలత వేయక విడిచిపెట్టుము అది అన్యులకియ్యబడెను" అని చదువుచున్నాము. అనగా ఆలయము వెలుపటి ఆవరణము అన్యజనులు స్వాదీనము చేసే అవసరము లేదు ఎందుచేతననగా బైబిలులో దేవుని ఆలయము యొక్క వెలిపటి ఆవరణము అది మొదటి నుండియే అది అన్య జనుల ఆవరణము అయియున్నది. కనుక క్రీస్తు విరోధి కాలములో దేవుని ఆలయమునందలి మిగతా వాటిని అనగా పరిశుద్ధస్థలము, అతి పరిశుద్ధ స్థలము, బలిపీఠము మొదలగునవి మరియు అందులో పూజించువారు కూడ అన్య జనుల స్వాదీనములో 42 నెలలు ఉందురు అని 11:1-2 వచనముల భావము (13:1-18, 2థెస్స 2:2-4, దానియేలు 11:40-45, 12:7 మత్తయి 24:15).

11:1-2 నందువ్రాయబడిన ప్రవచనముల ఆధారముగా ఈ క్రింది సత్యములను మనము గ్రహించగలము.

1. కొందరు భావించునట్లుగా అన్య జనుల కాలము ఇంక సంపూర్తి కాలేదు 11:1-2 నందు చెప్పబడినట్లు 7 సంవత్సరముల యొక్క చివరి 42 నెలలు కూడ గతించిన తరువాత అన్యజనుల కాలములు సంపూర్ణమగును (1:2-3, 12:6, 12:14, 13:5, 19:11-21, లూకా 21:24, జెకర్యా 14, రోమా 11:25-29).

2. ప్రస్తుతము యెరూషలేము అరేబీయుల స్వాదీనములో ఉన్నవి కనుక యూదులు అరబీయుల నుండి యెరూషలేమును స్వాదీనము చేసుకుంటారు. తరుఎంత అన్య జనులు క్రీస్తు విరోధి కాలములో పరిశుద్ధ పట్టణమును యూదుల నుండి 42 నెలలు స్వాదీనము చేసుకుంటారు (11:2)

3. ఇందుకు క్రీస్తు విరోధి యూదులను ఓడించును తరువాత 42 నెలలు తన స్వాదీనములో ఉంచుకుంటాడు (11:1-2, దానియేలు 11:40-45, 2థెస్స 2:2-4)

4. ఈ 42 నెలలు గతించిన తరువాత యూదులు క్రీస్తు విరోధిపైనను అన్యజనులపైనను జయము పొందుకుంటారు. (11:1-2, జెకర్యా 14, ప్రకటన 19:11-21)

11:3-12 వచనములలో ఇద్దరు సాక్షులు గురించి చదువుచున్నాము 11:3 ప్రకారము ఈ ఇద్దరు సాక్షులు 1260 దినములు ప్రవచించుదురు. ఒక నెల అనగా 30 దినములు ఇట్లు 1260 దినములు అనగా 42 నెలలు అని అర్థము. 11:1-2 ప్రకారము పరిశుద్ధ పట్టణము మరియు దేవుని మందిరము అన్యజనులు చివరి 42 నెలలు తమ స్వాదీనము చేసుకుంటారు. ఈ చివరి 42 నెలలు లేక చివరి 3 1/2 సంవత్సరములు దేవుడు తాను పంపిన ఇద్దరు సాక్షులు ప్రవచించుదురు. అనగా ఈ ఇద్దరు సాక్షులు ప్రవచించే కాలము చివరి 3 1/2 సంవత్సరములు అని మనము గ్రహించాలి. ఈ కాలమును దానియేలు ప్రవచించిన 70వ వారము యొక్క చివరి 3 1/2 సంవత్సరములు అని కూడ చెప్పవచ్చును (11:2, 12:6, 12:14, 13:5 దానియేలు 7:25, 9:27, 12:7, 12:11-12).

11:3 ప్రకారము దేవుడు తాను పంపిన ఇద్దరు సాక్షులు 1260 దినములు ప్రవచించుదురు అయితే ఇద్దరు సాక్షులు హనోకు మరియు ఏలియాలు అని క్రింది విధముగా ఋజువుపరచగలము.

ఇద్దరు సాక్షులు అనగా ఏలియా మరియు
హనోకు ప్రవక్తలు చివరి 3 1/2 సంవత్సరములు ప్రవచిస్తారు

1. చివరి 3 1/2 సంవత్సరములలో (దానియేలు 70వ వారము) వీరి ప్రవచనములు (ప్రకటన 11:2, 12:6, 12:14, 13:5, దానియేలు 7:25, 9:27, 12:7, 12:11-12)
2. ఇద్దరు సాక్షుల గుర్తింపు (జెకర్యా 4:11-14, మలాకి 4:5-6, ఆది 5:24, హెబ్రీ 1:5)
3. వారి మరణము (హెబ్రీ 9:27, 1కొరింథీ 15:20-23, ప్రకటన 11:9)
4. మరణముపై వారి జయము (ప్రకటన 11:11-12).

11:4 నందు ఈ ఇద్దరు సాక్షులు దేవుని యెదుట నిలుచుచున్న రెండు ఒలీవ చెట్లను, దీప స్థంబములునై యున్నట్లు చదువుచున్నాము. ఇచ్చట వ్రాయబడిన రెండు ఒలీవ చెట్లను గురించి జెకర్యా భక్తుడు క్రీస్తుకు పూర్వము సుమారు 500 సంవత్సరముల క్రితమే ప్రవచించాడు (జెకర్యా 4:11-14). అనగా జెకర్యా ప్రవచించు కాలమును ఈ ఇద్దరు సాక్షులు పరలోకములో ఉన్నారు. అనగా ప్రకటన గ్రంథము యోహాను ద్వార వ్రాయబడిన దినములలో అనగా సుమారు క్రీ.పూ 96 యందు ఈ ఇద్దరు సాక్షులు పరలోకములో యుండుట యోహాను చూచాడు. జెకర్యా ప్రవచించిన దినములలో అనగా సుమారు క్రీ.పూ. 500 సంవత్సర కాలములలో ఆ పాటికే ఈ ఇద్దరు సాక్షులు పరలోకములో ఉన్నారు. కనుక ఈ ఇద్దరు సాక్షులు జెకర్యా కాలమునకు ముందున్న వారని దీని ద్వార గ్రహించగలము. కనుక ఈ ఇద్దరు సాక్షులు బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యుడైన యోహాను లేక ఇతర అపోస్తలులు కారు ఎందుచేతననగా వీరంతా 500బిసి తరువాత జన్మించారు. యేసు ప్రభువు రాకడకు ముందు ప్రవక్తయైన ఏలియాను దేవుడు ఈ లోకమునకు పంపునని మలాకీ 4:5-6లో చదువుచున్నాము కనుక ఈ ఇద్దరు సాక్షులలో ఒకరు ఏలియా అని గ్రహించుచున్నాము. 11:7 ప్రకారము ఈ ఇద్దరు సాక్షులు తాము ప్రవచించు 1260 దినముల తరువాత అగాధములో నుండి వచ్చిన కౄరమృగము వారితో యుద్ధము చేసిజయించి వారిని చంపును అని చదువుచున్నాము. ప్రస్తుతము హనోకు ఏలియాలు పరలోకమందు ఉన్నారు. వీరిద్దరు కూడ ఈ భూమి యందు మరణము రుచి చూడకుండ కొనిపోబడియున్నారు. కాని హెబ్రీ 9:27 ప్రకారము మనుష్యులు ఒక్కసారి మృతినొందుట అవసరము కాని హనోకు, ఏలియాలు హెబ్రీ 9:27లో వ్రాయబడినట్లు వారు మృతినొందకయే పరలోకములో ఉంటున్నారు. 11:7 ప్రకారము ఈ ఇద్దరు సాక్షులు కౄరమృగము ద్వార చంపబడుచున్నారు.కనుక దేవుడు పంపు ఇద్దరు సాక్షులు ఇది వరకు మరణము పొందని వారైయుండాలి. బైబిలు పఠించునపుడు శరీర మరణము పొందని ప్రవక్తలు హనోకు, ఏలియాలు మాత్రమే కనుక ఈ ఇద్దరు ప్రవక్తలు ప్రస్తుతము పరలోకములో ఉండువారై యుండాలి. (11:4) ఇట్లు మరణము పొందక పరలోకములో ఉన్న హనోకు, ఏలియాలు ఈ ఇద్దరు సాక్షులు అయియుంటారు. ఈ ఇద్దరు సాక్షులలో ఒకరు మోషే అయి యుండవచ్చునని కొందరి అభిప్రాయము కాని ప్రభువు మధ్యాకాశములో వచ్చునపుడు మోషే పునరుత్థానము పొందుకుంటాడు. ఒకవేళ ఇద్దరు సాక్షులలో ఒకరు మోషే అయినట్లయితే మోషే రెండవ సారి మరణించి పునరుత్థానము పొందుకోవలసివచ్చును. ఇట్లు ఏ మానవుడు కూడ శరీర మరణము నుండి మహిమ పునరుత్థానము రెండు పర్యాయములు బైబిలు ప్రకారము పొందుకోడు. ఇట్లు మోషే రెండు పునరుత్థానములు పొందుకొజాలనందున ఈ ఇద్దరు సాక్షులలో ఒకరు మోషే కాదు అని చెప్పగలము. కొందరు మలాకీ 4:5-6 ప్రవచన ప్రకారము ఏలియా ఇది వరకే వచ్చాడి అతడే బాప్తీస్మమిచ్చు యోహా ను అని అభిప్రాయపడతారు కాని బాప్తీస్మమిచ్చు యోహాను తాను ఏలియా కానని తానే చెప్పుట యోహాను 1:21లో గమనించగలము. యోహాను లూకా 1:17 ప్రకారము ఆయన ఏలియా యొక్క ఆత్మయు శక్తియు కలవాడై యుండెను. కాని యేసుక్రీస్తు రెండవ రాకడకు ముందు ప్రవక్తయగు ఏలియా తానే వచ్చునని మలకీ 4:5-6లో చదువుచున్నాము. కనుక చివరి 3 1/2 సంవత్సరములో హనోకుతో పాటు ఏలియాను దేవుడు ఈ లోకమునకు పంపును. ఇక హనోకు గురించి అతడు మరణము చూడకుండ పరమునకు చేర్చబడెను (ఆదికా 5:21-24, హెబ్రీ 11:5). హనోకు కూడ ఒక ప్రవక్తయైయుండెను (యూదా 14-15). కనుక ఇతడు లోకును తిరిగివచ్చి మరణించుట అవశ్యము (హెబ్రీ 9:27) కొందరు హనోకు ఏలియాలు వారు తమ జీవితములో రూపాంతరము పొందుకొని మహిమ శరీరము పొందియుండవచ్చును కనుక వారు ఈ భూలోకమునకు తిరిగి రారు అని అభిప్రాయపడగలరు. కాని దేవుని వాక్యము పఠించునపుడు యేసుక్రీస్తునకు ముందు ఎవరు కూడ మహిమ శరీరముతో పరలోకమునకు ప్రవేశించలేదు. మహిమ శరీరము పొందిన వారిలో ప్రథముడు యేసుక్రీస్తు అయియున్నాడు. కనుక అతడు ప్రథమముగా నిత్య మహిమ శరీరము పొందినందున యేసు క్రీస్తు ప్రథమఫలము అని 1కొరింథీ 15:20-23 లో వ్రాయబడినది. కనుక హనోకు మరియు ఏలియాలు వారు తమ స్వాభావిక శరీరముతోనే పరలోక ప్రవేశము చేసియున్నారని గ్రహించగలము. ప్రకటన 11:3, 11:5-6, 11:10 వచనములలో ఈ ఇద్దరు సాక్షులు ఎట్టి శక్తి కలిగి యుంటారో చదువగలము.

(23వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

# దురభిమాన పాపము

**'దురభిమాన పాపములలో పడకుండ నీ సేవకుని ఆపుము, వాటిని నన్ను ఏలనియ్యకుము. అప్పుడు నేను యథార్థవంతుడనై అధిక ద్రోహము చేయకుండ నిందారహితుడనగుదును. యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలును నా హృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకారములగును గాక.'** – కీర్తన 19:13,14

ఇది భక్తుడైన దావీదు చేసిన అద్భుతమైన ప్రార్థన. దురభిమాన పాపమంటే తెలిసి బుద్ధిపూర్వకముగా చేసే పాపము. కొన్ని పనులు చేయకూడదు, విశ్వాసికి తగదని తెలిసినా దైవభయము లేకుండా పాపము చేయడమే దురభిమాన పాపము. దాని ద్వారా దేవుని ఉగ్రత నీ మీదికి నీ కుటుంబము మీదికి వస్తుందని తెలిసినా పాపము చేయడానికి తెగిస్తున్నావు. నాకు అన్నీ తెలుసు అనే గర్వము నీలో ప్రవేశించినప్పుడే ఇలాంటి పాపము చేస్తావు. పాపమని తెలిసినా ఆ పాపమును జయించలేక దానికి బానిసవైపోతావు. పాపము నిన్ను ఏలినప్పుడు, పాపము చేత జయింపబడుతున్నావు. అపవాది నీ మీద ఏలుబడి చేస్తున్నాడు.

దావీదు పాపము చేశాడు. అందుకే ఈ కీర్తనలో దురభిమాన పాపములో పడకుండ నీ సేవకుని ఆపు, వాటిని నన్ను ఏలనియ్యకుమని ప్రార్థిస్తున్నాడు. 2వ సమూయేలు 11వ అధ్యాయములో చూస్తే – రాజైన దావీదు సాయంకాల సమయములో రాజనగరు మిద్దె మీద నడుస్తున్నప్పుడు స్నానము చేస్తున్న ఒక అందమైన స్త్రీని చూసి మోహించి, ఆమెను గూర్చిన సమాచారమంతా దూతల ద్వారా తెలిసికుంటాడు. ఆమె వివాహిత అని ఆమె భర్త ఊరియా సైన్యములో ఉండేవాడని తెలిసికొని ఆమెను పిలిపించి ఆమెతో శయనిస్తాడు. తనది కాని వ్యక్తిని, పొరుగువాని భార్యను ఆశించి ఆమెతో పాపము చేస్తాడు. పాపము ఎప్పుడూ ఒంటరిగా రాదు. ఒక పాపము కప్పుకోవడానికి మరియొక పాపము చేయవలసి వస్తుంది. అది నీకు తెలియకుండానే నిన్ను ఊబిలోకి నెట్టుతుంది. దావీదు ఊరియా భార్యయైన బత్షెబతో పాపము చేసి ఆమె భర్తను చంపించి బత్షెబను భార్యగా చేర్చుకున్నాడు. దావీదు చేసిన వ్యభిచార పాపము నరహత్యకు దారితీసింది. దావీదు చేసింది యెహోవా దృష్టికి దుష్కార్యముగా ఉంది. కాబట్టి ప్రవక్త అయిన నాతానును దావీదు నొద్దకు పంపిస్తాడు.

**'అయితే ఈ కార్యమువలన యెహోవాను దూషించుటకు ఆయన శత్రువులకు నీవు గొప్ప హేతువు కలుగజేసితివి గనుక నీకు పుట్టిన బిడ్డ నిశ్చయముగా చచ్చునని దావీదుతో చెప్పి తన యింటికి వెళ్లెను.'** – 2 సమూ. 12:14,15

నాతాను ప్రవక్త వచ్చి దావీదును గద్దించడము, దావీదు బత్షెబకు జన్మించిన శిశువు మరణించడము, దేవుని ఉగ్రత, దావీదు మీదికి శిక్ష రావడము 2వ సమూయేలు 12వ అధ్యాయములో గమనిస్తాము. దావీదు ప్రవర్తన ద్వారా దేవుని నామము దూషించబడింది. నీ సత్ ప్రవర్తన ద్వారా దేవునికి మహిమ కలగాలి. దేవుని నామమునకు అపకీర్తి రాకూడదు. నీ ప్రవర్తన సరిచేసుకోవాలి. పాపము చేస్తే కఠినమైన శిక్ష వస్తుందని దావీదుకు తెలిసినా పాపము చేశాడు.

దావీదు దేవునియందు భయభక్తులు కలిగినవాడు. దేవుని హృదయానుసారుడు. దేవుడు దావీదును ఎంతో హెచ్చించాడు. గొర్రెలదొడ్డి నుండి పిలిచి సింహాసనము మీద కూర్చోబెట్టాడు. దేవుడు చేసిన ఉపకారమంతా దావీదు ఒక్క క్షణములో మరచిపోయి పాపము చేశాడు. పొరుగువాని భార్యను ఆశించడము, నరహత్య చేయడము పాపమని తెలిసినా పాపమునకు దాసుడై దేవుని శిక్షకు పాత్రుడయ్యాడు. సాతానుడు మోసగాడు. వాడు యుక్తితో నీ యొద్దకు వచ్చి నిన్ను పాపమునకు ప్రేరేపిస్తాడు. దేవుడు చేసిన మేలులన్ని మరచిపోయేలా చేసి చేయరాని హేయ కార్యములను చేయిస్తాడు. దాని వలన వచ్చే చేదు ఫలమును నీవు అనుభవించవలసి వస్తుంది. దేవుడు పాపములను క్షమిస్తాడు. గాని పాపము చేయడము వలన వచ్చే చేదు ఫలము జీవితాంతము అనుభవించవలసి వస్తుంది. దావీదు బత్షెబతో పాపము చేసి, బిడ్డ మరణము చూసాడు. కన్న కుమారుడైన అబ్షాలోము తండ్రి మీద తిరుగబడుతున్నాడు. దావీదు జీవితమంతా యుద్ధము, పోరాటమే కనబడుతుంది. దావీదు అనేక సమస్యలు ఎదుర్కొన్నాడు. మరణ భయముతో పారిపోయి గుహలలో దాగియున్నాడు. దేవుడు దావీదు పాపము క్షమించాడు గాని పాపము యొక్క శిక్షగా చేదుఫలము జీవితమంతా అనుభవించాడు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

**'మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల పాపములకు బలి యికను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును.'** – హెబ్రీ 10:26,27

ఇలాంటి వాక్యములు చదివినప్పుడు నీకు దైవభయము కలగాలి. బుద్ధిపూర్వకముగా చేసే పాపములకు క్షమాపణ ఉండదు కావున పాపమును జయించుటకు దేవుని కృప, పరిశుద్ధాత్మ శక్తి కావాలని ప్రార్థించాలి. కొందరు మాకు దేవుడు తోడుగా ఉన్నాడు. దేవుడు మమ్మును ఎన్నుకున్నాడు. ఇంత సేవ చేస్తూ కొద్దిగా పాపము చేస్తే ఏమీ ఫర్వాలేదు. దేవుడు క్షమిస్తాడు. నన్ను శిక్షించడు ఎందుకంటే ఇది కృపాయుగమని అనుకుంటారు. ప్రియ విశ్వాసీ! ఇది కృపాయుగమే, దేవుడు నీ పాపమును క్షమిస్తాడు కాని పాపము యొక్క ఫలమును నిశ్చయముగా నీవు అనుభవించవలసిందే. దేవుని శిక్ష నీ మీదికి వస్తుందని తెలిసి పాపము చేయడానికి తెగించకు. కొన్ని పాపములు నిన్ను బలముగా పట్టుకొంటాయి. నీ ఆత్మీయ జీవితము పతనమైపోతుంది. పాపమునకు చోటివ్వకు. అది నిన్ను ప్రేరేపించినపుడు దేవుని సహాయముతో ప్రార్థనతో దానిని జయించాలి.

కొన్ని సంవత్సరముల క్రితం వార్తా పత్రికలో ఒక వార్త చదివాను. ఒక వ్యక్తి ఆఫీసు నుండి అలసిపోయి విశ్రాంతి తీసుకోవడానికి సమీపముగా ఉన్న ఒక పార్క్‌కు వెళ్లి ఒక బెంచి మీద కూర్చుని క్రింద ఉన్న నీళ్లలో కాళ్లు ఆడిస్తున్నాడట. ఆ నీళ్లలో దాగియున్న జలగ అతని కాలును పట్టి అతని శరీరములోని రక్తమంతా త్రాగేసింది. అతనికి నొప్పిగాని, స్పర్శగాని తెలియలేదు గాని కొంత సమయం తరువాత చనిపోయాడు. ఏమైందని ప్రక్కవారు వచ్చి చూస్తే జలగ అతని కాలును పట్టుకొని ఉంది. అలాగే కొన్ని పాపములు నిన్ను పట్టుకుంటాయి. నిన్ను మరణమునకు నడిపిస్తాయి. అందుకే నిన్ను ముంచివేసి పతనమునకు నడిపించే పాపములను యేసు నామములో వదిలిపెట్టి ఆయన సిలువ రక్త ప్రోక్షణ క్రిందికి వచ్చి పవిత్రులుగా మారిపోవాలి.

**'తన పొరపాటులు కనుగొనగల వాడెవడు? నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్ను నిర్దోషినిగా తీర్చుము.'** – కీర్తనలు 19:12

నీవు పరస్పరముగా అందరికి బాగానే కనబడుతున్నావు. అందరూ నిన్ను మెచ్చుకుంటున్నారేమో గాని నీ రహస్య జీవితము ఏలాగు ఉంది? నీవు రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నిన్ను నిర్దోషిగా చేయుమని ప్రార్థించు. ప్రోక్షింపబడిన హృదయములతో నిర్మలమైన మనస్సాక్షితో ప్రభువును ఎదుర్కోవాలి. దురభిమాన పాపములో పడకుండా నీ సేవకుని ఆపుము, రహస్యముగా నేను చేసిన తప్పుల నుండి నన్ను నిర్దోషిగా చేయుము అప్పుడు నేను యథార్థవంతుడనై నిందారహితుడనగుదును. నేను ఇలాగే పాపము చేస్తూ ఉంటే అధిక ద్రోహినైపోయి శిక్షకు పాత్రుడనవుతాను. కాబట్టి నన్ను ఆపివేయుమని భక్తుడు ప్రార్థిస్తున్నాడు. రోడ్డు మీద స్పీడ్ బ్రేకర్స్ పెడతాదు. ఎందుకంటే ప్రమాదములు జరుగకూడదని. అతి వేగముగా వెళ్లే వాహనములు స్పీడ్ బ్రేకర్ దగ్గర స్లో అయిపోతాయి. అలాగేనని నీ హృదయములో పాప ముంచుకొని వేగముగా ముందుకు వెళితే ప్రమాదము తప్పదు జాగ్రత్త! దేవుని వాక్యము, ప్రార్థన అనే స్పీడ్ బ్రేకర్స్ ద్వారా నిన్ను నీవు సరిచూచుకొని ప్రమాదము తప్పించుకోవాలి.

దేవుడు యథార్థ వంతులకు తోడుగా ఉంటాడు. నీ హృదయము లోపల బయట ఒకే విధముగా ఉండాలి. లోపల ఎదుటి వారి కీడు నాశిస్తు పైకి తియ్యగా మాట్లాడటము విశ్వాసికి తగదు. ఆయన అంతరంగములో సత్యము కోరుకొనే దేవుడు. నీవు శుద్ధమైన తలంపులు కలిగియుండాలి. దేవుడైన యెహోవా అబ్రాముతో – **'నేను సర్వశక్తిగల దేవుడను; నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను.'** – ఆదికా. 17:1,2

దేవుడు నిన్ను ఆశీర్వదించి, అభివృద్ధి చెందించాలంటే నీవు సర్వశక్తిగల దేవుని సన్నిధిలో నిందారహితముగా నడుచుకోవాలి.

నా నోటి మాటలు నా హృదయ ధ్యానము నీకు అంగీకారముగా ఉండాలని దావీదు ప్రార్థన చేస్తున్నాడు. కొందరు ఉపవాస ప్రార్థనలో ఉన్నామంటారు గాని నాలుకను నియంత్రణలో ఉంచుకోరు. అతిగా మాట్లాడుతారు. లేని వార్తలు పుట్టిస్తారు. దైవభయము లేకుండా మంచి చెడు ఆలోచించకుండా నాలుక ద్వారా మాట్లాడటము వలన కుటుంబములు విచ్ఛిన్నమవుతాయి. కాబట్టి మాట నోటికి రాకమునుపు మూడు ప్రశ్నలు వేసుకోవాలి. ఇది న్యాయమా? అవసరమా? సత్యమా? అని ఆలోచించి నీ నోరు తెరవాలి. నీ నోటి మాటలను బట్టి లోకము నిన్ను తీర్పు తీరుస్తుంది. నీ మాటల ద్వారా ఇతరులు ఆదరింపబడాలి గాని ఎవరికీ కీడు కల్పించకుడదు.

**'యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు. ఏడును ఆయనకు హేయములు. అవేవనగా, అహంకారదృష్టియు కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడను.'** – సామెతలు 6:16–19

విశ్వాసులు యేసు రక్తములో కడుగబడినవారు. దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన స్వాస్థ్యము గనుక నోటి మాటలు హృదయధ్యానము ఎల్లప్పుడును దేవునికి అంగీకారముగా ఉండాలి. దేవునికి విరోధముగా ఉన్న ప్రతి ఆలోచనను చెరపట్టాలి. నీవు ఏమైతే ఆలోచిస్తావో అదే క్రియా రూపము దాల్చి నిన్ను నడిపిస్తాయి. అందుకే పౌలు భక్తుడు కొరింథీ సంఘమునకు ఈ విధముగా వ్రాస్తున్నాడు.

**'మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడి యున్నాము.'** – 2 కొరింథీ 10:5,6

నిన్ను పాడుచేసే పాపపు ఆలోచన నీకు కలుగగానే వెంటనే ప్రార్థన ద్వారా యేసు నామములో దానిని అణచివేయాలి. ఇంటిలో ఎలుకలుంటే అవి మనకు హాని కలిగిస్తాయని వాటిని ఎంతో ప్రయత్నించి పట్టుకొని చంపిస్తాము. అలాగే నీకు కీడు కలిగించే పాపము నిన్ను ప్రేరేపిస్తే ఆ ఆలోచనలను చెరపట్టాలి. పరిశుద్ధాత్ముడు ఎప్పుడూ నీతో మాట్లాడుతుంటాడు. ఇది మంచిది కాదు. ఈ పని నీకు తగదు. దీని ద్వారా నీకు కీడు వాటిల్లుతుంది అని నిన్ను హెచ్చరిస్తున్నప్పుడు ఆ స్వరమునకు లోబడి పాపపు తలంపులను ప్రతి నీచకార్యమును వదిలిపెట్టాలి.

**ప్రార్థన :** ప్రతి ఉదయము లేకగానే దేవా, నన్ను పవిత్రపరచు, నా నోటి మాటలు, నా హృదయ ధ్యానము నీకు అంగీకారముగా ఉండాలి. నేను దురభిమాన పాపములో పడకుండ నన్ను ఆపివేయి. నీ సన్నిధిలో నిందారహితముగా, యథార్థహృదయముతో నడుచుటకు సహాయము చేయి, నీ రక్తప్రోక్షణ క్రిందికి వస్తున్నాను. ఏ పాపము నన్ను లొంగదీసుకోకుండా నాకు సహాయము చేయుమని ప్రార్థించాలి. నీకు అయిష్టమైన ప్రతి తలంపును ఆలోచనను జయించి పవిత్రముగా జీవించుటకు నీ కృపాసహాయము దయచేయుమని ప్రార్థించాలి.

**'మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.'** –1యోహాను 1:9

**హెచ్చరిక :** హృదయములో గర్వము అహంకారము కలిగి నాకు అన్నీ తెలుసు, నేను రక్షింపబడి బాప్తిస్మము తీసుకున్నాను. దేవుడు నాకు తోడుగా ఉన్నాడు. నేను పాపము చేస్తాను, అడగడానికి నీవెవరు? అన్నీ చెల్లిపోతాయనుకుంటూన్నావా జాగ్రత్త! దేవుని వేటు నీ మీద పడుతుంది.

**'ఎన్ని సారులు గద్దించినను లోబడనివాడు మరి తిరుగులేకుండ హఠాత్తుగా నాశనమగును.'** – సామెతలు 29:1

అందుకే దైవభయము కలిగి పాపమునకు దూరంగా జీవించాలి.

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.



LIVING WORD Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Offers

Bachelor of Theology
2 Years Residential Course

Qualifications

Born Again & Inter Pass

Contact for
Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL


## ...పరీక్షించుకో! ధనం కోసమా లేక దైవం కోసమా?!

ధనంకోసం :
ఆయాచితంగా సహకరించమనుట లేక మరే విధంగానైనా ధన సంపాధనకై ప్రయాసపడుట ఈ కోవకు చెందేవి.

దైవం కోసం : వాక్యాన్ని మరింత ఎరుగుట. వాక్యంలో బలపడేందుకు ప్రశ్నలు, సందేహాలు నివృత్తి చేసుకొనుట. సువార్త చెప్పేందుకు ఆయత్తపడుట ఈ కోవకు చెందేవి.

(పై రెండు అంశాలకు చెందేవి ఇంకా ఉన్నాయి. టూకీగా ఇచ్చాం)

**ఇప్పుడాలోచించండి! సరిచూచుకోండి!!**
**సరిచేసుకోండి!!!**

మీరు దేనికోసం ఇతరులతో, సహోదరులతో టచ్‌లో ఉంటున్నారో! సంప్రదిస్తున్నారో!

**ఇతరులను, క్రైస్తవులను మీ ఫోన్ ద్వారా పలుకరించేది లేక దర్శించేది ధనం కోసమా లేక దైవం కోసమా?!**



ఇచ్చిపుచ్చుకొనుట తప్పుకాదు. ముందు ఇవ్వండి. ఆ తర్వాత అడగండి.. పొందండి.

## పాఠకులకో సదవకాశం.. మీరే రచయితలు!

దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే పరిశుద్ధ గ్రంథం పై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి. వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం. పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.




They shall become one flesh
Christian Marriage Bureau
a part of
SAM KUMAR INTERNATIONAL MINISTRIES

క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం

మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజి బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :
- మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
- ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
- మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
- విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు Whatsapp చేయండి.




SAMKUMAR INTERNATIONAL MINISTRIES

www.samkumar.org.in


**ఇద్దరు లేక ముగ్గురు!** నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు ధౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు - బ్రదర్ వై.కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

## సువార్త పాట



రెవ.ఎం.ఎ.నాయుడు
ట్రెజరర్ :
సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్,
విజయనగరం

ఎం మమ్మో యెరూషలేమెళదామా?
ఎం మయ్యో - బంగారుభూమికెళదామా?

1) బ్రతుకంతా మార్చినాడు - భవిష్యత్తు నిచ్చాడు
అందరిని పిల్చాడు తన ప్రేమను పంచాడు
ధనవంతుడైన వాడు - దరిద్రుడిగా మారినాడు
॥ఎం మమ్మో॥

2) ఎం ఆంటీ యెరూషలేమెళదామా - ఎం
అంకుల్ యెరూషలేమెళదామా
విమానమెక్కి వెళదామా -
వింతలెన్నో చూద్దామా?
ఇసుక తిన్నెల మీద - విహరించి వద్దామా...! ॥ఎం మమ్మో॥

3) పాలు తేనెలు ప్రవహించే దేశమట
నిత్యం సిరులు కురుపించే దేశమట
ఆకలి దప్పులు లేని దేశమట యెరూషలేము ॥ఎం మమ్మో॥

4) నిన్ను కాపాడువాడు కునుకడు నిద్రపోడు
ప్రయాణ మంతటిలో తోడుగానుంటాడు
భయమేల నా ప్రియుడా బ్రతుకంత క్రీస్తే కదా...! ॥ఎం మమ్మో॥

5) దైవ సేవకులు - తోడుగానుంటారు
తెలియని సత్యాలెన్నో తెలుపుతూ ఉంటారు
భయమేల నీకింక బ్రతుకంతా యేసుడే....! ॥ఎం మమ్మో యెరూషలే॥


Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4

NGO CONSULTENCY
Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.



Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com
PRAISE THE LORD
Cell: 9494026841




Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.